# ఈశావాస్యోపనిషత్

## శుక్ల యజుర్వేదము

తెలుగు సేత:

## నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – **505184.**

జిల్లా:పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731.**

# ఈశావాస్యోపనిషత్

శుక్ల యజుర్వేదము

తెలుగు సేత:

## నారాయణ

శ్రీ సీతారామ సేవా సదన్

తమ్మచెరువు కట్ట, మంథని – **505184.**

జిల్లా:పెద్దపల్లి, తెలంగాణ. **Ph: 8096024731.**

# ఈశావాస్యోపనిషత్

శుక్ల యజుర్వేదము

తెలుగు సేత: నారాయణ

మొదటి ముద్రణ: జులై – 2025

అమూల్యము

డి.టి.పి. కొల్లారపు సాయికృష్ణ



ప్రచురణ:

శ్రీ సీతారామ సేవా సదన్

H.No: 9-9/A, తమ్మచెరువు కట్ట, మంథని – 505184.

జిల్లా: పెద్దపల్లి, తెలంగాణ. Ph: 8096024731.

E-mail: srssadan@gmail.com

ముద్రణ:

సత్యనారాయణ ప్రింటర్స్, H.NO: 4-6-143/144,

తిలక్ రోడ్, కరీంనగర్ – 505001. తెలంగాణ.

ఓం

# ఈశావాస్యోపనిషత్

ఓం పూర్ణమదః పూర్ణిమిదం
పూర్ణాత్ పూర్ణముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ
పూర్ణమేవావశిష్యతే
ఓం శాంతిః శాంతిః శాంతిః

ఓమ్ పూర్ణమది మరి పూర్ణమిదియు గూడ
పూర్ణమున పూర్ణము యుదయించుచుండు
పూర్ణమున పూర్ణమాదాయమైన చూడ
పూర్ణమే యవశిష్యము యగుచునుండు
ఓం శాంతిః శాంతిః శాంతిః

1. ఓం ఈశా వాస్యమిదꣳ సర్వం యత్కిం చ జగత్యాం జగత్.
తేన త్యక్తేన భుంజీథా మా గృధః కస్య స్విద్ధనం .. 1..

1. ఓం ఈశావాస్యమై యది యుండుచుండు
లేశమేదేని జగమున జరుగుచుండు
చేసి యట్టి త్యక్తత్వము మన్నవలెను
యాసక్తిని ఇతరుల ధనమందు వీడు

2. కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతꣳ సమాః.
ఏవం త్వయి నాన్యథేతోఽస్తి న కర్మ లిప్యతే నరే .. 2..

2. కర్మములపట్ల చేయుచుండియే ఇహన
వర్షములు నూరు జీవించ గోరవలెను
నరుడ! వేరేది విధమిది నీకు కన్న
కర్మలు లిప్యంబు ఎందుగాక మాను

3. అసుర్యా నామ తే లోకా అంధేన తమసా వృతాః.
తాꣳస్తే ప్రేత్యాభిగచ్ఛంతి యే కే చాత్మహనో జనాః .. 3..

3. అంత ఆ లోకములు అసురులైన వారి
అందు తమసమున యవి మునిగియుండు
అందదాము వారు యుండుచుండ్రు చేరి
ఆత్మహంతలైన యా జనులు యెపుడు

4. అనేజదేకం మనసో జవీయో నైనద్దేవా ఆప్నువన్పూర్వమర్షత్.
తద్ధావతోఽన్యానత్యేతి తిష్ఠత్తస్మిన్నపో మాతరిశ్వా దధాతి .. 4..

4. ఏకమచలమై యెపుడుండునేది
మనము కన్నమించి వేగాశాలి యేది
దేవాతీతమ్మునై దా వెడలునేది
తిష్ఠించియు దా నన్నిటి దాటునేది
అన్నింటికాధారమై యుండునేది
చేరియన్నింటి చైతన్యమిచ్చునేది
చరియించుచు దాను చెలగునేది
అచరమైదాను అలరుచుండునేది

5. తదేజతి తన్నైజతి తద్దూరే తద్వంతికే.
తదంతరస్య సర్వస్య తదు సర్వస్యాస్య బాహ్యతః .. 5..

5. దూరస్థమై యది తేజిల్లునేది
దగ్గరకు గూడయై వెలుగునేది
ఈ యన్నింటి లోపల దాను యుండు
ఈ యన్నింటి యౌతల గూడ యుండు

6. యస్తు సర్వాణి భూతాన్యాత్మన్యేవానుపశ్యతి.
సర్వభూతేషు చాత్మానం తతో న విజుగుప్సతే .. 6..

6. సర్వభూతములను దమ యందు చూచి
సర్వభూతముల యందు దమను చూచి
నరయువారు దాము నిజము చూచువారు
నేరినైనను జుగుప్స చేయబోనివారు

7. యస్మిన్సర్వాణి భూతాని ఆత్మైవాభూద్విజానతః.
తత్ర కో మోహః కః శోక ఏకత్వమనుపశ్యతః .. 7..

7. సర్వభూతములన్నియు దానయాత్మయనుచు
అరసియట్లు దానెపుడు విజాని జూచు
సరి ఏకత్వము అన్నింట చూచువాడు
మరి శోకించునెట్లు నెట్లు మోహమందు

8. స పర్యగాచ్ఛుక్రమకాయమవ్రణ-
మస్నావిరꣳ శుద్ధమపాపవిద్ధం.
కవిర్మనీషీ పరిభూః స్వయంభూర్యాథాతథ్యతో-
ఽర్థాన్ వ్యదధాచ్ఛాశ్వతీభ్యః సమాభ్యః .. 8..

8. అన్నింటి యుండవ్రణుండెవ్వడు శుక్రుడకాయుండెవ్వడు
దానుయవీరుండెవ్వడు. శుద్ధుండపాప విద్దుండెవ్వడు
మనీషి కవి యెవ్వడు పరిభువు స్వయంభువెవ్వడు
దానర్థములిచ్చే చిరసమాభ్యులకు యధాతధంబు నతడు

9. అంధం తమః ప్రవిశంతి యే అవిద్యాముపాసతే.
తతో భూయ ఇవ తే తమో య ఉ విద్యాయాꣳ రతాః .. 9..

9. అంధ తమసంబును ప్రవేశించు వారు
అది అవిద్యను దాముపాసించు వారు
అంత కన్న తమసమున ప్రవేశించు వారు
అంతటను విద్యా రతులై దాయుండు వారు

10. అన్యదేవాహుర్విద్యయా అన్యదాహురవిద్యయా.
ఇతి శుశ్రుమ ధీరాణాం యే నస్తద్విచచక్షిరే .. 10..

10. అన్యంబు విద్య నుండి యంద్రు
అన్యంబవిద్య నుండి యంద్రు
అని మేము వింటిమి ధీరులనగ
అనుచు చెప్పిరి వారు మేము వినగ

11. విద్యాం చావిద్యాం చ యస్తద్వేదోభయꣳ సహ.
అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే .. 11..

11. విద్యావిద్యలు గూడ యెవరు
అంత దాము దెలియువారు
మృత్యువు నవిద్యన గెలుచువారు
విద్యన యమృతమందువారు

12. అంధం తమః ప్రవిశంతి యేऽసంభూతిముపాసతే.
తతో భూయ ఇవ తే తమో య ఉ సంభూత్యాꣳ రతాః .. 12..

12. అంధ తమసంబును ప్రవేశించువారు,
అది అసంభూతినుపాసించువారు.
అంతకన్న తమసమున యుండువారు,
అంతట సంభూతరతులై దాముండువారు.

13. అన్యదేవాహుః సంభవాదన్యదాహురసంభవాత్.
ఇతి శుశ్రుమ ధీరాణాం యే నస్తద్విచచక్షిరే .. 13..

13. అన్యంబు సంభవము నుండి యంద్రు
అన్యంబసంభవము నుండి యంద్రు
అనివింటిమి యట్లు ధీరులనగ
అనుచు చెప్పిరి వారు మేము వినగ

14. సంభూతిం చ వినాశం చ యస్తద్వేదోభయꣳ సహ.
వినాశేన మృత్యుం తీర్త్వా సంభూత్యామృతమశ్నుతే .. 14..

14. సంభూతిని వినాశామును గూడ యెవరు
ఉభయములు దాము దెలియు వారు
గొప్ప మృత్యువును వినాశామున గెలుచు వారు
ఒప్ప యసంభూతిన యమృతమందు వారు

15. హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపిహితం ముఖం.
తత్త్వం పూషన్నపావృణు సత్యధర్మాయ దృష్టయే .. 15..

15. హిరణ్యమయముయైన యట్టి పాత్ర యందు
అరయ సత్యముఖంబు మరుగుచెందు
తెరచి దాని విడుము నీవు పోషకుండ
మరి చూతునపుడు నే సత్యధార్మికుండ

16. పూషన్నేకర్షే యమ సూర్య ప్రాజాపత్య వ్యూహ రశ్మీన్.
సమూహ తేజో యత్తే రూపం కల్యాణతమం తత్తే పశ్యామి
యోऽసావసౌ పురుషః సోऽహమస్మి .. 16 ..

16. ఆధారము సూర్యుడ, ప్రజాపతియు యముడ,
కాంతి తగ్గించు రశ్మినణచొక్కడై నడచువాడ,
అందు వలన కళ్యాణతమ రూపము చూతునేను
అందుండు పురుషుండు దాను యతడు నేను.

17. వాయురనిలమమృత.
మథేదం భస్మాంత౸ శరీరం.
ఓం క్రతో స్మర కృత౸ స్మర.
ఓం క్రతో స్మర కృత౸ స్మర .. 17..

17. ఇపుడు వాయువు యమృతంబనిలంబు యగునుగాక
ఇపుడు శరీరము భస్మమై యంతమగునుగాక
అపుడు మనమా! స్మరించు స్మరించు కృతములన్ని
అపుడు మనమా! స్మరించు స్మరించు కృతములన్ని

18. అగ్నే నయ సుపథా రాయే అస్మాన్ విశ్వాని దేవ వయునాని విద్వాన్.
యుయోధ్యస్మజ్జుహురాణమేనో భూయిష్ఠాం తే నమౌక్తిం విధేమ .. 18.

18. మేము జేసినవన్నియు యగ్ని! తెలియుదీవు
ఆ మార్గము సుపథమైన దాని చూపించు నీవు
మేము జేసిన సరి గానివాన్ని నశింప నీవు చేయి
నమోక్తములు నీకు మా వలన మరల వేయివేయి.

ఓం పూర్ణమదః పూర్ణిమిదం
పూర్ణాత్ పూర్ణముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ
పూర్ణమేవావశిష్యతే
ఓం శాంతిః శాంతిః శాంతిః

ఓమ్ పూర్ణమది మరి పూర్ణమిదియు గూడ
పూర్ణమున పూర్ణము యుదయించుచుండు
పూర్ణమున పూర్ణమాదాయమైన చూడ
పూర్ణమే యవశిష్యము యగుచునుండు
ఓం శాంతిః శాంతిః శాంతిః

ఈశావాస్యోపనిషత్ సంపన్నము